# ట్రేడ్

చాగంటి శంకర్



కామాక్షమ్మగారి పెంకుటిల్లు నడుం వొంచి నిలబడి ఉంటుంది. ఆవిడ నుదుటిన వైధవ్యం, కళ్లని నైరాశ్యం కొట్టొచ్చినట్టు కనపడతాయి. ఆవిణ్ణి, యిద్దరు పిల్లల్నీ వదిలేసి, ఆవిడ నుదుటిబొట్టు తీసుకున్నందుకుగాను, ఈ లోకం విడిచి వెళ్లిపోయిన ఆవిడ మొగుడు నెల నెలా నూటయాభై రూపాయలు ప్రభుత్వంచేత యిప్పిస్తున్నాడు. రామారావు, రాధలు—మొగుడితో కామాక్షమ్మగారి అనుభవాల ఆనందాల పంటలు. రామారావు పెద్దవాడే అయినా, వాడి దగ్గర పెద్దరికం లేదు! రాధ యవ్వనంలోనే ఉన్నా, రాధ దగ్గర మాత్రం యవ్వనం లేదు! ఇద్దరూ రెండు అస్థిపంజరాలకి తొడిగిన రెండు చర్మపు సంచులు, తిన్నగా తిండిలేని తనువులు!

వాళ్ల వీధిలో అన్నీ పెంకుటిళ్లే! ఇళ్లన్నీ నడుములు వంచుకునే ఉంటాయి. పెంకులు కాకులు పీకేయడం వల్ల చెల్లాచెదరై ఉన్న పెంకులతో, గారబట్టి నల్లగా, నాచుపట్టి ఆకుపచ్చగా, అసహ్యంగా ఉంటాయి. అదిగో, దాని ముందు వీధిన, రీయిన్‌ఫోర్స్‌డ్ కాంక్రీటుతో కట్టిన ఇళ్లేమో, రొమ్ము విరుచుకొని నిలబడి ఉంటాయి. అవి సెల్యూట్ పుచ్చుకుంటున్న నియంతల్లా ఉంటాయి. ఆ వీధిలో విదేశాలనుండి దిగుమతి చేసిన మత్తు పారితే, ఈ పెంకుటిళ్ల వీధిలో చాలీ చాలని జీవితాల కన్నీళ్లు కారుతాయి. కామాక్షమ్మగారి పెంకుటిల్లు రాలిరాలని కన్నీళ్లతో చెమరుస్తూ కనపడుతుంది.

రామారావు నా క్లాసుమేటు. రాధ నాకు ఫ్రెండు. అదీ, నేనూ రోజూ టైపుకి వెళ్తూ ఉంటాం. నే వెళ్లేసరికి వాళ్లమ్మ చింకి విసనకర్రతో బొగ్గుల పొయ్యి విసురుతున్నాది. మసి అయిపోయిన కాగితం ముక్కలు గదిమూల ఎగురుతున్నాయి—ప్రాణాన్ని లాక్కుని కాలం బతుకుల్ని బుగ్గి చేస్తున్నట్టు!

"ఉండు బాబూ! రాధా వచ్చేస్తున్నాది. కాఫీ తాగి వెళ్ళిపోదురుగాని—" అన్నది కామాక్షమ్మగారు.

"నేనిప్పుడే తాగానండీ. నాకొద్దు!" అన్నాను నేను.

"కాఫీకేముంది? ఎన్నిసార్లైనా తాగొచ్చు!" అన్నది రాధ, జడకొసని రబ్బరు బాండు పెట్టుకుంటూ.

నిజమే! ఎన్నిసార్లయినా తాగొచ్చు కాఫీ! అయితే కామాక్షమ్మగారింటి కాఫీ తాగితే మాత్రం తాగిన గంటదాకా నాలికని పీకి పారేసుకోవాలని పిస్తుంది. అంతవరకూ నాలికని పట్టిన కాఫీ వదిలిపెట్టదు. ఏంచెయ్యడం? ఆవిడిచ్చిన కాఫీ విషంలా రెండు గుక్కలు వేసి వాళ్లెవరూ చూడకుండా కిటికీలోంచి విసిరేశాను. నా ప్రాణం చివుక్కుమంది. విషంలా ఉన్నా వాళ్లు అమృతంలా తాగుతున్నారు! ఆప్యాయతతో యిచ్చిన కాఫీ, వాళ్లకీకాక, నాకూకాక కిటికీ అవతల నేలపాలు అయింది.

రాధ టైపు బాగానే చేస్తున్నది. చేతిలో విద్య లేకపోతే బతుక్కి అవకాశాలు ఉండవు. అందుకే పట్టుదల రాధలో కనపడుతున్నాది. వాళ్లన్నయ్య ఉద్యోగంలో చేరేదెప్పుడు, చేరి డబ్బు కూడబెట్టి పెళ్లి చేసేదెప్పుడు? అన్నయ్య తనకి పెళ్లి చేస్తానంటూ ఉండడం కలే కాని నిజం కాదు. వీళ్లతో వాళ్లతో రాసుకు పూసుకు తిరిగి చివరికి ఎవరినో ఒకరిని తనకి తాను కట్టుకునే చొరవా, సాహసం అంతకన్నా లేవు. రాధ తన మాటల్లో "నేను పెళ్లి చేసుకోను. ఉద్యోగం చేస్తాను." అని అంటూ ఉంటుంది. దాని మొహంలో అన్న పెళ్లిచేయలేడనీ, తానేదో ఉద్యోగం చేసుకుని తన బతుకు తాను బతక్క తప్పదనే భావం స్పష్టంగా కనపడుతుంది. అందుకే దైన్యంగా వంగిపోయి, ముడుచుకుపోయి, అచ్చుకుపోయి కనపడుతుంది. దాని మొహంలో ఉన్న అందాన్ని లోపల నిలవైపోయిన విచారం గ్రహణంలా పట్టుకుని రోజూ రోజూ కాస్తంత తినేస్తోంది.

నేను రోజూ అంత చనువుగా వాళ్లింటికి వెళ్తూవుంటాను. రాధకి ఈడూ జోడూ అయిన కుర్రాణ్ణి. రాధని నేను చేసుకుంటానేమోనన్న ప్రయత్నం వాళ్ళ చెయ్యొచ్చు. కాని ఆ అభిప్రాయం కామాక్షమ్మగారిలోగాని, రామారావులోగాని ఏ కోశానా కనపడదు. రాధలో ఆ భావం ఉన్నట్టే లేదు. నేనున్నది వాళ్ళ వీధి కాదు. సిమెంటు కాంక్రీటు మేడల వీధి. ఆ గర్వం దర్పం నాలో లేకపోయినా నేను వాళ్లకి అందనివాణ్ణి. అందుకే వాళ్లలో ఆ ఊహ లేదు. వెలితిపడి మాట అనడమేగాని అది జరిగేది కాదని వాళ్ల నిశ్చయంలా కనపడుతుంది.

రాధకు తనకున్నదాంట్లోనైనా షోకు చెయ్యడం రాదు. అందుకే అందమైనదైనా దాని జోలికి ఎవరూ రారు. దాన్ని అల్లరిచెయ్యరు. పకోడీ నోరూరించినట్లు రంగైనా లేని మిఠాయి వుండని చూస్తే నోరూరదు. మా అందరిమధ్యా రాధ అలాగే ఉంది. సన్నిహితత్వం ఎక్కువైన కారణంచేతో ఏమో నా మనస్సుకి మాత్రం రాధ రుచివంతంగానే కనపడుతుంది. ఇద్దరం రోజూ కలిసి క్లైవుకి వెళ్తాం. కలిసే క్లైవునుంచి వస్తున్నాం.

బతుకూ బాధ్యతలూ తెలిసినవాళ్లైనా రామారావుకి పాపం సెకండ్ క్లాసే వచ్చింది. వాడు కష్టపడ్డంలో లోటు లేదు. వాళ్లింటికి వెళ్లి "ఒరేయ్! సెకండ్ క్లాసులో పాసయ్యావు! స్వీటు ఏదీ!" అని రామారావుని అడిగాను

"అన్నయ్య పాసయినందుకు బెల్లంముక్క పెడతాను. నీకు ఫస్టుక్లాసే వచ్చింది. నువ్వేం తెచ్చావు!" అన్నది రాధ.

"నేన్నీకు తియ్యటి మాట పట్టుకొచ్చాను." అని మనస్ఫూర్తిగా చెప్పాను. నా మనస్సులో ఉన్న తియ్యటి మాట వాళ్లెవ్వరికీ తెలీలేదు. తెల్సుకోలేని స్థితిలోనే ఉన్నారు

'మాట ఎంత తియ్యటిదైనా బెల్లమ్ముక్క పాటి చెయ్యదు' అన్నది రాధ.

మాట ఏబ్‌స్ట్రాక్టు. బెల్లమ్ముక్క కాంక్రీటు. నా మాట యాబ్‌స్ట్రాక్టు అయినా కాంక్రీటు అయే స్థితిలో ఉంది. అప్పుడు దాని విలువ ఎంతో బోధపర్చుకునే స్థితిలో రాధ లేదు. నా మాటల్లో ఏనాడూ అది ద్యోతకమూ కాలేదు. ఈ "తీపిమాట"లో ఒక్కటే నేను భావం స్ఫురింప చేశాను. వాళ్లెవరికీ అది అందలేదు. నేను చెప్ప దల్చుకోలేదు. అప్పుడు చెప్పి ప్రయోజనంలేదు. నాకు నేను నిలబడ్డనాడు కాని రాధమీద నా అభిప్రాయం చెప్పి ప్రయోజనంలేదు.

"క్లైవుకి వస్తావా?" అన్నది రాధ.

"ఇవాళ వస్తాను కాని ఇంక రాను. మా అక్కా, బావగార్లదగ్గరికి పోతాను. అక్కడ పి. జి. సెంటర్లో చేరాలనుకుంటున్నాను." అని నా ముందు ప్లాను చెప్పాను.

'క్లైవూ, షెర్ఫుహౌండు నేర్చుకోటం నాకు మాత్రం తప్పదు" అన్నది రాధ.

రాధ క్లైవు షెర్ఫుహౌండు కూడా లోయరు పరీక్షలు పాసయింది. హయ్యరుకి కష్టపడి కృషి చేస్తున్నది. రామారావు చదువు అక్కడితో సరి. ఇహ వాడు ఉద్యోగ ప్రయత్నం చేస్తాడు.

మా అక్కయ్యగారి ఊరు వెళ్లాను. రంగు రంగుల దృశ్య చిత్రాలు కొన్ని వందల కిలోమీటర్ల ప్రాంతం దాటితే మా అక్కయ్యగారి ఊరు. తోవ పొడుగునా రంగు రంగుల ఛాయల్లాగ ఊళ్ళు! తోవ పొడుగునా ఉన్న పొలాలన్నీ కలిగున్న వాళ్లకి పంపకమై ఉన్నాయి. ఊళ్లలో ధనికుల ఇళ్ళు నిటారుగా కనపడుతున్నాయి, పేదల గూళ్ళు కూలి వాళ్ల బతుకుల్ని చెపుతున్నాయి. పి.జి. సెంటర్లో నాతోపాటు చేరిన విద్యార్థులంతా నాకన్నా ధనికులే ఉన్నారు. పెంకుటిళ్ల వాళ్లెవరూ పి.జి. సెంటర్లో చదువుతున్న వాళ్లలో లేరు. ఇక గుడిసెలవాళ్లా? వాళ్ల చదువులు గుణింతాల దగ్గరే ఆగిపోతున్నాయి పి. జి. సెంటరుకి వెళ్తే ఇది స్పష్టంగా తెలుస్తున్నది.

కింద చదువుల్లో రాధ నన్ను కరుణతో ఆకర్షించింది. ఆ ఆకర్షణ నిలకడగా నిలిచిపోయే ఉంది. పి. జి. సెంటర్లో ఉన్న కుర్రాళ్లందరి మీదా 'రాజ్యం' రాజ్యమేలేస్తున్నది. కోసుకుని పట్టుకుపోవాలనే కోరికల పువ్వులా వికసించి మా అందరి మధ్యా రాజ్యం పరిమళాలు వెదజల్లు తున్నది మమ్మల్ని ఆకర్షిస్తున్నది. రాజ్యం సులువుగా అందరితోటీ మాట్లాడుతుంది. నాతో మరీను! అందరూ దానికోసం ఆరాటపడితే అది నా కోసం ఆరాపడుతున్నది. క్లాసులో మాష్టారు వేసిన విట్టుకి అందరూ నవ్వుతూ ఉంటే రాజ్యం నా వేపు తిరిగి మరీ నవ్వుతుంది. దాని గురించి నాకేమీ తెలీదు. అదెవరో గ్రటా నేనేం ఆరా తియ్యలేదు. దాంతో మాట్లాడ్డానికి నాకే బిడియం. నా బిడియాన్ని కప్పెట్టుకుని మాట్లా డ్డానికి ప్రయత్నించవల్సి వస్తూ ఉంటుంది. రాజ్యం నేనెవరో, మా నాన్నెవరో ఎలాగ తెలుసు కుందో, ఎవర్నడిగి తెలుసుకుందో కాని తెలుసుకుంది.

"గొప్ప బోరింగుగా ఉన్నాయి, దిక్కుమాలిన క్లాసులు!" అన్నది రాజ్యం.

"మానేసి యింటికి పొండి" అన్నాను.

"మా అన్న అమెరికాలో చాలా పెద్దవాడు. పోస్టుగ్రాడ్యుయేటు అయితే తీసుకెళ్తానన్నాడు. అందుకోసం పోస్టుగ్రాడ్యుయేటు అవక తప్పదు. వెధవ కర్మ!"

"మీ అన్నయ్య అమెరికాలో ఏం చేస్తున్నారు?"

"చెప్పను. చెపితే ప్రమాదం. ఇక్కడ ఫ్రెండ్సంతా నన్ను పట్టుకుంటారు. మనం పోస్టుగ్రాడ్యుయేట్లం అయితే మా అన్నయ్య వెంటనే అమెరికాలో మనకి 'పుట్టింగ్' ఇవ్వగలడు. ఈ విషయం కూడా ఎవరికీ చెప్పకండి." అన్నది రాజ్యం.

రాజ్యం తనతోపాటు నన్ను కూడా అమెరికా ఎత్తుకుపోవడానికి సిద్ధంగానే ఉన్నది. పి.జి. కోర్సు బాగానే సాగుతున్నది. రాజ్యం కాలేజీలో అందరి మీదా రాజ్యం చేస్తున్నా నాకు మాత్రం రోజు రోజుకీ అసహ్యమే ఎక్కువ అవుతున్నది. డబ్బున్నా వాళ్ల విరగబాట్లన్నీ దానికున్నాయి. దాని కృత్రిమపు భావాలంటే నాకు ఒళ్లుమంట. అదీ దాని గీర. ఇంట్లో మా బావకీ, అక్కకీ చెప్పుకోడానికే నాకు సరిపోతున్నది. మా బావకి ఆ పిల్లెవరో తెల్సు. దాని అన్నదమ్ములెవరో తెల్సు.

"దాన్ని బుట్టలో వేసేవా, నువ్వు చాలా పెద్దవాడివైపోతావు!" అన్నాడు మా బావ.

రాజ్యాన్ని నేను బుట్టలో వెయ్యడం ఏమిటి? పాలెపురుగులాగ పట్టునేసి దాని గూట్లో నేనెప్పుడు పడతానా అని అది చూస్తున్నది. ఆ విషయం నేనింట్లో ఛస్తే చెప్పలేదు.

నా మనస్సు రాధమీద లగ్నమైపోయే ఉంది. రాధకి రాజ్యానికి ఇద్దరికీ తేడా త్రాసులో వేస్తే మొగ్గు ఎప్పుడూ రాధవేపే పోతున్నది. "రాధని నేనుద్ధరిస్తే..." అని ఓ వాక్యం రాసుకుని దాని మీద పేజీలకి పేజీలు ఆలోచనలు అల్లడం అలవాటు చేసుకున్నా. మధ్య మధ్య మా ఊరు వెళ్తూనే ఉన్నాను. జారిపోయిన పెణకకింద బతుకుతున్న కామాక్షమ్మగారింటికి వెళ్తూనే ఉన్నాను. వాళ్ళ ఆప్యాయతతో మాట్లాడుతున్నారు. వాళ్ల ఇబ్బందులూ చెప్తున్నారు. నేనుద్యోగం చేసి ఆ ఇంటిని ఉద్ధరించాలనే అనుకుంటున్నాను. ఆ పెంకుటింటిమీద సిమెంటు స్లాబ్ వేయిద్దామనే అనుకుంటున్నాను.



'ఇల్లే స్వర్గం'లో రోజారమణి

వి. ఎస్. ఎమ్. — వనపర్తి

నాకు 3 నెలల క్రితం చిన్న ఏక్సిడెంటువల్ల ఎడమకంటికి గట్టిదెబ్బ తగిలి చూపుపోయినది. డాక్టరు 'ఆప్టిక్‌నెర్వ్'కి గట్టిదెబ్బ తగలటం వల్ల ఆ నరం తెగిందని చెప్పినారు. తిరిగి చూపువచ్చే అవకాశం వున్నదా ?

★ 'ఆప్టిక్‌నెర్వ్' అనేది కంటికి మెదడు నుంచి వెళ్ళే కీలక నరం. తెర (రెటీనా) పైపడిన ప్రతిబింబాన్ని అన్వయించి, గ్రహించి, జ్ఞాపకశక్తులను ప్రేరేపించి చూడగలిగేటట్లు చేసి, ఒక రంగునుంచి ఇంకొక రంగునే వేరుగా చూసేటట్లు సహాయపడే నరం తెగిన తర్వాత తిరిగి చూపు వస్తుందనుకోవటం (ఆ కంటితో) అనవసరపు ఆశ, ఆతృత, వ్యాకులత అని తెలియజేయటానికి విచారిస్తున్నాను.

సి. ఆర్. — ?

నా వయస్సు 18 సంవత్సరములు. నాకు ఒక సంవత్సరము నుండి ఎడమకాలు దిక్కు అండము లావుగా వున్నది. నేను ఎక్కడైనా కూర్చుంటే అండము జారినట్లు వుంటుంది. ఎన్నో మందులు వాడాను. కాని నయముకాలేదు ?

★ పై లక్షణాలు "హెర్నియా" రోగాన్ని సూచిస్తున్నాయి. మామూలుగా హైడ్రోసీల్ అయితే కూర్చున్నప్పుడు అండము లావు అవటం జరగదు. ఎప్పుడూ ఒకే సైజులో ఉంటుంది. పైగా ఈ రోగం మందులతో నయమవదు. శస్త్ర

# డాక్టర్ సలహాలు

చికిత్స ద్వారా మాత్రమే ఈ రోగానికి చికిత్స సాధ్యమవుతుంది. ఇలా చేయటం ద్వారా రోగం తప్పక నయం అవుతుంది.

ఎన్. ఆర్. — బాపట్ల

నేను రెండు సంవత్సరముల క్రితం హైడ్రోసిల్ ఆపరేషన్ చేయించుకున్నాను. ఎడమ వైపు వృషణము అప్పుడప్పుడూ కొద్దిగా నెప్పిగా వుంటుంది. ఎడమవైపు వృషణముపైన వ్రేలాడు నరము పట్టుకుంటే కొద్దిగా లావుగా తగులుతున్నది.

★ మీకు ఆపరేషన్ చేసిన చోట కొద్దిగా లావుగా తగలటం సహజం. హైడ్రోసిల్ ఆపరేషన్ అంటే — బీజములపైన పొరలోని నీటిని తీసివేసి ఆ పొరలను త్రిప్పి కుడతారు అలా ఆ సంచిని తిరగవేసి కుట్టిన ప్రాంతంలో కొద్దిగా లావుగా ఉండే అవకాశం అందరిలోను ఉంటుంది. కాబట్టి మీరు బాధపడవలసిన అవసరం లేదు.

డి. సి. వి. ఎన్. పి. — నారాయణవరము

నా వయస్సు 24 సం॥లు. నాకు నత్తి వున్నది. నేను వేరొకరితో మాట్లాడుతున్నప్పుడు మనకు నత్తివుంది అని మనసులో ఎపుడు కలుగునో అపుడు మనస్సులో భయము వుండి మాటలు సరిగ్గా రావు. నాకు తెలిసిన మిత్రులతో సరిగ్గా మాట్లాడుతాను. దీనికి ఆపరేషన్ వగైరా వున్నవా ? వున్నచో ఆ స్థలముపేరు, రాష్ట్రము తెలియ చేయవలసినదిగా కోరుతున్నాను ?

★ కర్ణాటక రాష్ట్రంలోని మైసూరులో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ అనే సంస్థ ఉన్నది. అక్కడ ఈ రోగ లక్షణాలకు సంబంధించిన నిపుణులు ఉన్నారు. వారిని సంప్రదించి తగిన చికిత్స పొందండి.

వి. — కె. సి. పల్లి

నా వయస్సు 30 సంవత్సరములు. నాకు చిన్నతనము నుండి రేచీకటి వున్నది. ఎన్నియో మందులు వాడితిని. విటమిన్ — ఎ ఇంజక్షనులు వాడితిని. ఎలాంటి ప్రయోజనము కన్పించలేదు. రాత్రియందు బాగా వెలుతురులోగాని, టార్చి సహాయములోగాని పోగలను. మబ్బుయందు ఏమాత్రము కన్పించదు ?

★ మీరు మద్రాసులో మంగంబాకంలోని "విలేజ్ రోడ్"లో గల "శంకర్ నేత్రాలయం"లో డాక్టర్ ఎస్. బద్రీనాథ్‌గారిని సంప్రతించండి. వారు తప్పకుండా మీ రోగ లక్షణానికి గల కారణం కనుగొని చెపుతారు ముందుగా మీ ఊరి నుంచే జాబువ్రాసి "అప్పాయింట్‌మెంట్" ఫిక్స్‌చేసుకొని ఆ రోజుకి వారిని సంప్రతించండి.

—డా॥ కె. వెంకటేశ్వరరావు ●

---

నే పండగ సెలవలకి వెళ్తే వాళ్ళిల్లు కాస్త కలకలలాడుతూ కనపడ్డది. రామారావు తాలూకా ఆఫీసులో గుమాస్తాగా చేరాడు. దాంతో వాళ్లింటి పరిస్థితి చాలా మారినట్టే ఉన్నది.

నే వేసంగి సెలవలకి యింటికెళ్తే వాళ్ల పెంకుటిల్లు చింతగింజలా ఉన్నది. ఎక్కగా వెల్లవేసిన ఆ యింటి గోడలమీద సూర్యకిరణాలు "బంగారం పూత" పూస్తున్నాయి. గదిలో వారగా ఓ స్టీలు టేబిల, దానిమీద ఆకుపచ్చ రెక్సిన్ క్లాత్. దీర్ఘచతురస్రంగా ఉన్న రేడియో, పైన గోడమీద అందమైన బేటన్ వైరింగు. తలెత్తితే సీలింగు మించి వేళ్లాడుతూ "కూల్‌హోమ్" ఫేను. కొత్తచాపవేసి నేసిన పెణక కొత్తబట్టలు కట్టుకున్నట్లుంది.

రాధ కాలేజీలో చదువుకుంటున్నది. కామాక్షమ్మగారు చిక్కటి ఫిల్టరు కాఫీ యిచ్చారు. రాధకి పెళ్లి సంబంధం చూడమన్నారు. ఐదువేలు కట్నం యిస్తామనీ, తగినవాణ్ణి చూడమనీ!! రాధ మొహంలో పూర్వపు దైన్యం కనపడ్డంలేదు. ధీమాగా నాకేమనే ఉన్నది!

"రాధకి పెళ్లి చెయ్యడం ఇంక మీకేం కష్టం లేదు. అయితే పెళ్లికొడుకుని చూసే పూచీ తప్పకుండా నామీదే పెట్టండి" అని చెప్పాను.

వాళ్లందరూ నన్ను మిత్రుడిగా పూర్వపు గౌరవంతోనే చూస్తున్నారు. ఆ ఇంటికి వెళ్తే స్వంత ఇంట్లో ఉన్నట్లే నాకనిపిస్తూ ఉంటుంది.

నేను పి. జి. సెంటర్లో ఉండగా శ్రావణ మాసంలో రామారావు పెళ్లి శుభలేఖ వచ్చింది.

## తేడా!

వాడి పెళ్లికి వెళ్లవల్సిందే! వెళ్లడానికి సావకాశం కాలేదు. గ్రీటింగ్సు మాత్రం పంపించాను. ఓ టెలిగ్రాం! అంతే! నేను మళ్లీ పండక్కికూడా మా ఊరు వెళ్లలేదు. మా అమ్మా, నాన్నా అంతా మా అక్కయ్యగారింటికే వచ్చారు.

నేను మా ఊరు వెళ్లడం మళ్లీ వేసంగికే! సంవత్సరంలో కామాక్షమ్మగారి ఇల్లు మరీ మారిపోయింది. నమ్మశక్యం కాదు. రామారావుకి పాతికవేలు కట్నం యిచ్చి, పిల్లనిచ్చి పెళ్లి చేసారు. చాలా పెద్దింటివాళ్లు. వాడికి పిల్లనిచ్చి పెళ్లి చెయ్యటమేకాదు, వాడి చెల్లెలు రాధకి కూడా తగిన సంబంధం చూస్తామని వాళ్లు పూచీపడ్డారు. చిన్న లోటు ఉంది. పెళ్లికూతురుకి ఓ కాలు బాగాఅవుద. పదో క్లాసుదాకా చదివిందిట. రామారావూ, కామాక్షమ్మగారూ సరిపెట్టుకున్నారు. ఒక్క అంగలో పెద్ద బతుక్కి చేరుకున్నారు. రాధకీ, కామాక్షమ్మగారికీ చెరి వెయ్యిన్నూట పదహార్లు ఆడబడుచు లాంఛనం, వియ్యపురాల కట్నం ఇచ్చారు. రాధకి పట్టుచీర పెట్టారు. అంపకం బట్టలు, రాధ చీర తీసుకువచ్చి చూపెట్టింది. రాధ మొహంలో గర్వం యింతా అంతాకాదు. ఆ గర్వం కామాక్షమ్మగారిలోనూ కనపడ్డది.

"పెళ్లికి నువ్వొచ్చేవు కాదు. నువ్వు తప్పకుండా వస్తావనుకున్నాం" అన్నది రాధ.

"తప్పకుండా వచ్చేవాణ్ణి. కాని ప్రాక్టికల్సు పోతాయని రాలేకపోయాను" అన్నాను.

"పెళ్లికి నువ్వు రావల్సింది. చాలా ఘనంగా చేశారు. నువ్వొస్తే చాలా సంతోషించే వాడివి!" అన్నది రాధ.

కామాక్షమ్మగారు "రాధకి పెళ్లి సంబంధం చూశావా ?" అని అడగడం అడిగారు. తప్పకుండా చూస్తానని నేననడమూ అన్నాను. అయితే రామారావు అడ్డంగావచ్చి వాడి చెల్లెలి పెళ్లి విషయం నేనేం చూడాలో కూడా చెప్పాడు. ఇంజనీరింగు చదువుతున్నవాడుకాని, యం. బి. బి. యస్. చదువుతున్నవాడుకాని కావాలని కోరాడు. వాడు చెప్పింది నాకు ఆశ్చర్యంగానే ఉంది.

"ఏం? కాలేజీలో పనిచేసే ఓ జూనియర్ లెక్చరర్‌ని చూస్తే చాలదా ?" అని అడిగాను. కాలేజీ లెక్చరరు కావాలని నా జీవితాశయం.

"వాళ్ల పాపం! యు. జి. సి. స్కేల్సు కావాలని కోరుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వాలు యివ్వలేమంటున్నాయి. ఇచ్చినా నా పాటి ఆదాయం కూడా వాళ్లకి ఉండదు. చూస్తున్నానుగా ఈ ఊరి లెక్చరర్లని, వాళ్ల బతుకుల్ని! నా దగ్గర తీసికట్టే ఓ డాక్టరో ఇంజనీరో అన్నావు, కాస్త మంచిబతుకు బతుకుతారు" అన్నాడు రామారావు.

తాలూకా ఆఫీసులో రామారావు రెండు చేతులా గణిస్తున్నాడు. రెవెన్యూ వాడు. జలగ లాగ రక్తం పీల్చేసి బతకడం నేర్చేసుకున్నాడు. అత్తవారి వంక కలసివచ్చినవాడు. నా మీద వాళ్లెవరికీ కోరికలేదు. రాధకీ లేదు. రాధలో కూడా కావ్సినంత గీర పెరిగే ఉంది. రాజ్యానికీ, రాధకీ గీరలో చిన్న నిష్పత్తి తేడా మాత్రమే ఉంది!

రామారావు వాడిపెళ్ళాన్ని మాత్రం చూపించలేదు. నేను చూడలేదు.